


## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీలో
## ఓ చైతన్య కెరటం..!




తెలంగాణ రాష్ట్ర ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ గారు, కాంగ్రెస్ పార్టీ
అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని
అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్న
కాంగ్రెస్ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ విశాల్ గౌడ్.

చరిత్రను సృష్టించగలిగే నిజమైన దేశ సంపద యువతే. అందుకే “ఇనుప కండరాలు.. ఉక్కు నరాలు కలిగి ఉన్న వందమంది యువకులను నాకివ్వండి. భారతదేశ రూపురేఖలను మార్చేస్తాను” అని అత్యంత ఆత్మవిశ్వాసంతో ప్రకటించారు స్వామి వివేకానంద.

“ఏ దేశ స్వాతంత్ర్య సాధనలోనైనా యువ కిశోరాల పాత్ర కీలకమైనది” అన్నారు ‘ఉక్కుమనిషి’ సర్దార్ వల్లభాయ్ పటేల్. ఈ దేశ యువతీ యువకులపై అంతటి సమున్నతమైన నమ్మకం వారికి.

గుండెల్లో కొండంత విశ్వాసాన్ని.. రక్తంలో ప్రవహించే చైతన్యాన్ని నింపుకొని.. ఎందరో మహనీయుల స్ఫూర్తితో సమాజ శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న యువ కిశోరాలకు ఎప్పుడైనా, ఏ సమాజమైనా ఆత్మీయంగా ఆహ్వానం పలుకుతుంది. అలాంటి నిత్య చైతన్య యువ స్రవంతిగా.. బడుగు వర్గాల ప్రతినిధిగా.. నిబద్ధత, విశాల భావాలు కలిగిన యువ కెరటంగా, ప్రస్తుతం అందరి అభిమానాన్ని చూరగొంటున్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువనేత కె.పి. విశాల్ గౌడ్.

విశాల్ గౌడ్ హైదరాబాదు నగరంలో విజనరీ ఉన్న రాజకీయ యువనాయకుల్లో ఒకరు. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో  కాంగ్రెస్ పార్టీ కోసం నాలుగైదు దశాబ్దాలకు పైగా అహరహం శ్రమించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం ప్రతాప్‌గౌడ్ భవిష్యత్తు రాజకీయాలకు ఆయన వారసుడు. పదవతరగతి చదివే రోజుల్లో తండ్రి బాటలో నడుస్తూ ఎన్ఎస్‌యుఐ, యువజన కాంగ్రెస్ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ తన చుట్టూ ఉన్న యువతను కాంగ్రెస్ పార్టీవైపు నడిపించారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలతో పనిచేస్తూనే తనకంటూ ప్రత్యేకంగాసేవా కార్యక్రమాలతో చుట్టూ ఉన్న ప్రజల్ని ప్రభావితం చెయ్యాలని భావించి యువనేస్తం ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి అండగా నిలిచారు. ఆయన సేవలకు మెచ్చి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫిబ్రవరి 19వ తేదీన దుబాయిలో ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డును అందించనున్నది. జాతీయ నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిల నాయకత్వాన నడవడం, పదిమందిని నడిపించడం తన బాధ్యతగా విశాల్‌గౌడ్ భావించి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు.

# ఇంజనీరింగ్ పట్టభద్రుడు.. విశాల్ గౌడ్

ఆరు దశాబ్దాలకు పైగా క్రియాశీల రాజకీయాల్లో రాణిస్తున్న కుటుంబంలో, 1980 సెప్టెంబరు 23న జన్మించిన విశాల్ గౌడ్ అత్యున్నత విద్యావంతుడు. హైదరాబాద్‌లోని శాంతినికేతన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 1996లో 10వ తరగతి, గౌతమి కాలేజీలో 1996-98 బ్యాచ్‌లో ఇంటర్ పూర్తి చేశారు. ఆ తర్వాత నెల్లూరు హరినాథపురంలోని నారాయణ కాలేజీ ఎస్‌డబ్ల్యూబీలో లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకున్నారు. 1999-2003 బ్యాచ్‌లో శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీలో పట్టా పొందారు. తండ్రి కెఎం ప్రతాప్ గౌడ్, తల్లి పద్మ ప్రతాప్ గౌడ్ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు. తల్లి పద్మ ప్రతాప్ గౌడ్ ప్రస్తుతం జీడిమెట్ల కార్పొరేటర్‌గా కొనసాగుతున్నారు. ఇంజనీరింగ్ పట్టభద్రుడైన కెపి విశాల్ గౌడ్.. ప్రజా సేవ చేయాలన్న తపనతో సామాజిక సేవకు నడుంకట్టి రాజకీయాల వైపు అడుగులు వేశారు.



# పొలిటికల్ టైగర్ కుటుంబం నుంచి..

1972లో యువజన కాంగ్రెస్‌లో తొలి అడుగులు వేసిన కెఎం ప్రతాప్ గౌడ్ రాజకీయ ప్రస్థానంలో ఎదురు లేని నాయకుడిగా నిలిచారు. అంచెలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగారు. రంగారెడ్డి జిల్లాలో తిరుగులేని నాయకుడిగా చలామణి అయ్యారు. తొలుత కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆయన పనితీరుకు పార్టీ అధినాయకత్వం మెచ్చింది. రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడి పదవిని ఇచ్చి గౌరవించింది. సుదీర్ఘకాలం పాటు ఆ పదవిలో కెఎం ప్రతాప్ గౌడ్ కొనసాగారు.

**నవతరం యంగ్ అండ్ డైనమిక్ లీడర్ విశాల్ గౌడ్**

కెఎం ప్రతాప్ గౌడ్ ఏకధాటిగా ఒకటిన్నర దశాబ్ద కాలం పాటు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీని ఒంటిచేత్తో నడిపించాడు. పార్టీకి ఎన్నో ఊహించని విజయాలను అందించారు. పార్టీని గాడిలో పెడుతూనే, కార్యకర్తలకు అండగా నిలిచారు. ప్రజల కష్టసుఖాల్లో మమేకమై.. మనసున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. రెండు దశాబ్దాలపాటు ఐఎన్‌టియుసి నాయకుడిగా, పెద్దన్నగా కెఎం ప్రతాప్ గౌడ్ కార్మికలోకానికి సుపరిచితుడు. రౌడీలు, గూండాల కబంధ హస్తాల్లో చిక్కుకున్న కార్మిక సంఘాలకు విముక్తి కల్పించి.. వాటిని సరైన మార్గంలో నడిపించారు. యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా యువతను భవిష్యత్ భారతానికి అనుగుణంగా నడిపించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిది. విలువలతో కూడిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం కెఎం ప్రతాప్ గౌడ్. అందుకే ఆయన్ను అందరూ 'టైగర్' అంటూ ఆత్మీయంగా పిలుచుకుంటారు. ఉన్నత విలువలతో కూడిన పొలిటికల్ టైగర్ కుటుంబం నుంచి పుట్టుకొచ్చిన నవతరానికి చెందిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ విశాల్ గౌడ్.

# రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదిగి..

చేప పిల్లకు ఈత నేర్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ యువ నేతగా విశాల్ గౌడ్‌కు కూడా రాజకీయాలు తెలియనివి కావు. అయితే విశాల్ గౌడ్ వారసత్వ రాజకీయాల కు దూరంగా ఉంటారు. తండ్రి కెఎం ప్రతాప్ గౌడ్, తల్లి పద్మా ప్రతాప్ గౌడ్ రాజకీయాల్లో ఉన్నా.. వారి నుంచి ఎలాంటి లబ్ధిని ఆశించలేదు. రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదిగి, ప్రజాసేవ చేయాలనే కృతనిశ్చయంతో ముందడుగు వేశారు. మహాత్మా గాంధీ, నెల్సన్ మండేలా, అబ్రహం లింకన్ లాంటి మహానుభావుల త్యాగాలు, విజయాలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని చెబుతారు విశాల్ గౌడ్. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు, భారతీయ సంస్కృతి వైభవం కూడా తనపై శాశ్వత ముద్ర వేశాయని విశాల్ గౌడ్ విశ్వసిస్తారు. అదే స్ఫూర్తితో కొత్త తరం రాజకీయ నేతగా, కుత్బుల్లాపూర్ ప్రజల్లో ఒకడిగా నిలిచారు.









### గుండె ధైర్యం కలగలిసిన ఉద్యమాల యువ సారథి

దశాబ్దానికి పైగా రంగారెడ్డి జిల్లాలో యువజన కాంగ్రెస్ ఉద్యమా
లకు కేరాఫ్‌గా నిలిచిన విశాల్ గౌడ్, మంచితనం.. మానవత్వం... చైతన్యం.
. గుండె ధైర్యం కలగలిసిన ఉద్యమాల యువ సారథి. విద్యార్థి దశలోనే ఎన్
ఎస్‌యూఐ ఉద్యమాల పట్ల విశాల్ గౌడ్ ఆకర్షితుడయ్యారు. విద్యార్థుల సమ
స్యలపై ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో చేప
ట్టిన పలు ఉద్యమాల్లో పాల్గొని.. తనదైన ముద్రను వేశారు. విద్యార్థులకు అ
ండగా నిలిచి తన గొంతుకను వినిపించారు. సహచర విద్యార్థుల ఆదరాభిమ
ానాలు విశాల్ గౌడ్ చూరగొన్నారు. అప్పటికే కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగ
ా ఎదిగిన తండ్రి కెఎం ప్రతాప్ గౌడ్ నుంచి రాజకీయ చతురతను, మరోవై
పు ఎన్‌ఎస్‌యూఐ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటుండడంతో విశాల్‌గౌడ్ వి
ద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అంది పుచ్చుకున్నారు.

## కాంగ్రెస్ సిద్ధాంతా లకు ఆకర్షితుడై..

2003వ సంవత్సరంలో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసిన వి
శాల్ గౌడ్.. ఆ తర్వాత పూర్తి స్థాయి రాజకీయాలపై దృష్టిసారించారు.
బడుగు, బలహీన వర్గాల ఉద్యమ నినాదమైన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతా
లను, భావజాలాన్ని సమపాళ్లలో అధ్యయనం చేయడంతో విశాల్ గౌడ్
లో సామాజిక చైతన్యం అణువణువునా తొణికిసలాడింది. అదే స్ఫూర్తితో
యువజన కాంగ్రెస్‌లో పూర్తి స్థాయి కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో చ
ురుగ్గా పాల్గొన్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో య
ూత్ కాంగ్రెస్‌లో కీలక నేతగా విశాల్ గౌడ్ ఎదిగారు. బడుగుల పక్షాన
భరోసా ఇచ్చే ఉద్యమాలను నిర్మిస్తూ.. బాధితులకు మానవత్వంతో చేయ
ూతనందిస్తున్నారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజానేతగా మన
్ననలు పొందుతున్నారు. యంగ్ టైగర్ విశాల్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియో
ోజకవర్గ ప్రజల ఆత్మీయ నేతగా ఎదిగారు.











# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ...

తెలంగాణ గడ్డపై సుధీర్ఘంగా సాగిన ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో విశాల్‌గౌడ్ ఓ గొంతుకగా నిలిచారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంతో పాటు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఎన్‌ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ చేపట్టిన ప్రజా ఉద్యమాలకు విశాల్ గౌడ్ తన దండుతో కదిలి ఉద్యమ వేడిని రగిల్చారు. వేల మంది అనుచరులను వెంటబెట్టుకుని వినూత్న కార్యక్రమాలు, నిరసనలు, ధర్నాలు, ఆందోళనలను చేపట్టి స్వరాష్ట్రం సాధనలో తాను సైతం ఓ నిప్పు కణికనని నిరూపించుకున్నారు. కాంగ్రెస్ పెద్దలపై ప్రత్యేక తెలంగాణను ఇచ్చేలా ఒత్తిడి చేశారు. యూత్ కాంగ్రెస్ చేపట్టిన వ్యూహాత్మక రాజకీయాలు, ఆంతరంగిక చర్చల్లో కీలక నాయకుడిగా విశాల్‌గౌడ్ వ్యవహరించారు.

## తండ్రి అడుగుజాడల్లో...

హైదరాబాద్ శివారు ప్రాంతమైన రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో విశాల్ గౌడ్ తండ్రి కెఎం ప్రతాప్ గౌడ్ తనవంతు పాత్ర పోషించారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్తులను కబ్జాల కోరల నుంచి విముక్తి కల్పించారు. వాటిని ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం, అధిష్టానం పెద్దలను ఒప్పించి రంగారెడ్డి జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ ఆస్పత్రులు, పార్కులు, కమ్యూనిటీ భవనాలను నిర్మించడంలో కెఎం ప్రతాప్ గౌడ్ కీలకపాత్ర పోషించారు. కుత్బుల్లాపూర్ పారిశ్రామిక వాడలను తీవ్ర ప్రభావితం చేసిన నాయకుడు కెపి ప్రతాప్ గౌడ్. తన తండ్రి చేసిన అభివృద్ధిని మరింతగా ముందుకు తీసుకుపోయేందుకు విశాల్ గౌడ్ కార్యాచరణ రూపొందించుకున్నారు.

### ఆదర్శ నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్

సామాజిక మార్పు కోసం చేపట్టిన యువ నాయకుడి అన్వేషణ, వినూత్న ఆలోచనలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు, అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు నిత్యం పాటుపడుతున్నారు కాంగ్రెస్ పార్టీ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ విశాల్‌గౌడ్. ఈ క్రమంలోనే విశాల్ గౌడ్ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సామాజిక సేవలు, రాజకీయ కార్యకలాపాల రంగంలో చురుకుగా పని చేస్తున్నారు. ప్రభుత్వ నిధులను వినియోగించడంతో కుత్బుల్లాపూర్ అసెంబ్లీలోని కొన్ని ప్రాంతాల్లో ప్రాథమిక సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి విశాల్ గౌడ్ నిరంతరం ప్రయత్నిస్తున్నారు.

### నిత్యం ప్రజల మధ్యే..

నిత్యం తన ప్రజల మధ్యే.. అనునిత్యం తన వాళ్ల బాగు కోసమే కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ యువ నాయకుడు విశాల్ గౌడ్ పరితపిస్తున్నారు. ప్రజల మేలు కోసమే అడుగులు వేస్తున్నారు. కేవలం ఓ రాజకీయ నాయకుడిగా మాత్రమే కాక.. ట్రస్ట్ నిర్వాహకుడిగా తనకు తోచిన సాయం చేస్తూ  ముందుకెళ్తున్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల బాగోగులు చూసుకుంటూ నిత్యం ప్రజల మధ్యే మెలుగుతూ.. వాళ్ల సమస్యలను వింటూ పరిష్కారానికి యత్నిస్తున్నారు విశాల్ గౌడ్. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడమే కాక.. అవసరమైతే తన సొంత నిధులతో ప్రజలకు సేవ చేస్తున్నాడు ఈ యువకిశోరం. పేరు కోసం.. ఖ్యాతి కోసం మాత్రమే కాకుండా తన చుట్టూ ఉన్న ప్రజల బాగోగుల కోసమే ఆయన పరితపిస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధిని కాంక్షిస్తున్న యువ నేత విశాల్ గౌడ్ వెంట జనం దండు కదుతున్నారు.

### యువ విశాల్ వెంటే కార్యకర్తలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే ఓ బలమైన ఆలోచనాపరుడు.. నిత్యం ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న తపన ఉన్న నాయకుడు విశాల్ గౌడ్. దశాబ్ద కాలం పైగా నియోజకవర్గంలో ఆయన రాజకీయంగా ఎదగడంతో పల్లె ప్రజల నుంచి.. నగర సమస్యల వరకు లోతైన అవగాహన పెంపొందించుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ యువ నేత విశాల్ గౌడ్ నాయకత్వాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. ఆయన నాయకత్వంలో పని చేస్తామంటూ కాంగ్రెస్ కార్యకర్తలంతా ముందుకు వస్తున్నారు. అందుకు విశాల్ గౌడ్‌లో ఉన్న సమ్మోహన శక్తి మాత్రమే కాదు.. సమస్యలపై ఆయన స్పందించే తీరు కూడా కారణమవుతోంది.








### శూన్యంలోనూ ఒక్కడున్నాడు..

రాజకీయం ఓ కుట్రల కూపం.. రాజకీయం ఓ గందరగోళం.. అలాంటి రాజకీయాల్లో నిలదొక్కుకోవడం అంటే ఓర్పు.. నేర్పుతో పాటు అనితర సాధ్యమైన సహనం కూడా కావాలి. అన్నింటికీ మించి వ్యక్తిగత స్వార్థాన్ని వీడి, సేవా దృక్పథాన్ని ఒంటపట్టించుకున్నపుడే ఇతరులకు ఏమైనా మేలుచేసే అవకాశం ఉంటుంది. నేటి రాజకీయాల్లో మంచికంటే... చెడే ఎక్కువ. సేవకంటే స్వార్థమే అధికం. నాకేంటి అన్న కోణం తప్పా... మీకేం కావాలన్న భావన శూన్యం. ఈ శూన్యంలోనూ ఒక్కడున్నాడు అంటూ తన తండ్రి కెఎం ప్రతాప్ గౌడ్ రాజకీయ స్ఫూర్తితో విశాల్ గౌడ్ ప్రజల నడుమ నిలబడ్డాడు. కష్టాల్లో నేనున్నానంటూ చేయి అందించి ఆపన్నహస్తం అందిస్తున్నాడు. కుత్బుల్లాపూర్ ప్రజల మన్ననలు అందుకుంటున్నాడు.



# జనం మెచ్చిన నేతగా..

ఆత్మీయతకు, ఆప్యాయతకు, అనురాగానికి, ఆత్మవిశ్వాసానికి, స్నేపేనికి, సవాళ్లకు, పట్టుదలకు, పౌరుషానికి, ప్రజాసేవకు మారుపేరు కేఎం ప్రతాప్ గౌడ్. ప్రజల పక్షాన, ప్రజల మధ్యన, ప్రజాభిమానమే తన శ్వాస, ధ్యాసగా, నిష్పక్షపాతంగా, నిగర్విగా నిష్కళంకుడిగా, నిస్వార్థపరుడిగా నమ్మకున్న వారికి ఆరాధ్యుడిగా జనం మెచ్చిన జన నాయకుడిగా రంగారెడ్డి జిల్లాలో ఆయన ప్రస్థానం కొనసాగింది. అలాంటి రాజకీయ వారసత్వం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన కొత్త తరం రాజకీయ నాయకుడు, యువకుడు, చైతన్యవంతుడు, ఉత్సాహవంతుడు విశాల్ గౌడ్.. జనం మెచ్చిన నేతగా దశాబ్దకాలంగా కుత్బుల్లాపూర్ రాజకీయాల్లో విశాల్ గౌడ్ తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడం, వారితో స్నేహపూర్వక సంబంధాలు నెరపడం ద్వారా ప్రజాదరణ పొందిన నాయకుడిగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీలో యువ నాయకుడిగా ఆయన సేవాగుణం, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా దూసుకుపోతున్నారు.







**'యువ నేస్తం ఫౌండేషన్'**

పది మందికి సేవ చెయ్యాలని అణువణువునా కాంక్షించిన నాయకుడు కెఎం ప్రతాప్ గౌడ్. తండ్రి ఆశయాలను పుణికిపుచ్చుకున్న యంగ్ అండ్ డైనమిక్ కాంగ్రెస్ లీడర్ విశాల్‌గౌడ్ కూడా అదే బాటలో నడిచారు. సమాజంలో ఏ దిక్కూ లేక నిరాశ, నిస్పృహతో బాధపడే బాధితులకు విశాల్ గౌడ్ తనవంతుగా సేవా కార్యక్రమాలతో ఆదుకోవాలని నిశ్చయించుకున్నారు. 'యువ నేస్తం ఫౌండేషన్'కు శ్రీకారం చుట్టారు. పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడాలని, వారి కష్టసుఖాల్లో వెన్నంటి ఉండాలని అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి నిరంతరం కొనసాగిస్తున్నారు. అన్నదానం, వస్త్రదానం, విద్యాదానం వంటి అనేక సేవా కార్యక్రమాలకు ఫౌండేషన్ కృషి చేస్తోంది. అన్నార్థులు, అభాగ్యులు, పేద విద్యార్థులు, వృద్ధులు, బాధిత మహిళలకు చేతనైన సాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న విశాల్ గౌడ్ అభినందనీయుడు.

**6 వేల మందికి పైగా పేదల కళ్లల్లో వెలుగులు**

విశాల్ గౌడ్ సారథ్యంలో నడుస్తున్న యువ నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలకు హాజరైన వారికి ఉచితంగా కంటి పరీక్షలు, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందజేశారు. ఆయా శిబిరాల్లో ఆపరేషన్లకు ఎంపికైన వారికి ఇప్పటివరకు 270 మంది పేదలకు ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు చేయడం విశేషం. కంటిచూపు తక్కువ ఉన్న 5900 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేసి విశాల్‌గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మురికివాడల్లోని పేదలు కంటిచూపు కోల్పోకుండా, మెరుగైన వైద్యసదుపాయాలు అందిస్తున్న కాంగ్రెస్ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ విశాల్ గౌడ్‌ను నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు.



## వరద బాధితులకు కొండంత అండ

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 2020వ సంవత్సరం అక్టోబరులో వరదలు ముంచెత్తాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మొత్తం అతలాకుతలమైంది. బస్తీలన్నీ చెరువులను తలపించాయి. లోతట్టు ప్రాంతాల కాలనీలు జలమయమయ్యాయి. ఆకస్మికంగా వచ్చిపడ్డ ఈ వరదలు ఊళ్లను, కాలనీలను తుడిచిపెట్టి.. లక్షల మంది అభాగ్యుల జీవనాన్ని తలకిందులు చేశాయి. ప్రకృతి ప్రకోపానికి మరెన్నో కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. నడిరోడ్డున పడ్డ బాధితులకు ఈ విపత్కర సమయంలో చేయూతనందించాలన్న బృహత్ సంకల్పంతో యంగ్ అండ్ డైనమిక్ లీడర్ విశాల్‌గౌడ్ వెంటనే రంగంలోకి దిగారు. అర్ధరాత్రి నుంచే వానలు మొదలవడంతో కాలనీల్లోని కార్యకర్తలు, వెల్ఫేర్ సొసైటీలు, కాలనీల కార్యవర్గాల సభ్యులను అప్రమత్తం చేశారు.





## నలభై ఏళ్లలో కనీవినీ ఎరుగని వరద

ప్రధానంగా జీడిమెట్ల డివిజన్‌లో వరదనీరు పోటెత్తింది. గత ముప్పై నలభై ఏళ్ళుగా కనీవినీ ఎరుగని వరద జీడిమెట్ల పరిసర ప్రాంతాన్ని ముంచెత్తింది . ఒక్కసారిగా వరదనీరు నాలాలు దాటి ఇళ్ళలోకి వచ్చి చేరింది. ఎటువెళ్ళినా మూడు నాలుగడుగుల లోతు నీళ్ళే కనిపించాయి. బస్తీల్లో ప్రజల జీవనం అస్తవ్యస్తమైంది. తెల్లారేసరికి మొత్తం వరదనీటితో అంగడిపేట, ప్రశాంత్‌నగర్, మీనాక్షిఎస్టేట్స్ వంటి అనేక ప్రాంతాలు ఏకమయ్యాయి. అంగడిపేట్, పేట్ బషీరాబాద్ మొదలుకుని అన్నీ ప్రాంతాల్లోనూ యువనేత విశాల్‌గౌడ్ పర్యటించారు. మీనాక్షి ఎస్టేట్ చెరువైంది. నడుములోతు నీటిలో నడుచుకుంటూ బాధితుల వద్దకు వెళ్లారు విశాల్‌గౌడ్. అంగడి పేటలో కూలిన ఇళ్లను పరిశీలించారు. ప్రశాంత్ నగర్‌లో నీరంతా ఇళ్లను చుట్టుముట్టింది. వెంకన్న హిల్స్‌లోనూ ఇలాంటి పరిస్థితే.

## సర్వం కోల్పోయిన బాధితులకు ఆశాకిరణం

ఇళ్ల నుంచి ప్రజలు రోడ్డుపైకి కాలుమోపలేని వరదలను చూసి విశాల్ గౌడ్ చలించిపోయారు. ప్రతి కాలనీ, బస్తీలో పర్యటిస్తూ ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చారు. ఎక్కడికక్కడ పార్టీ కార్యకర్తలు, అనుచరులు, జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బందితో కలిసి సహాయక చర్యల్ని చేపట్టారు. అత్యవసరంగా అవసరమైన సదుపాయాలను సమకూర్చారు. సొంత డబ్బు వెచ్చించి తక్షణమే వాటర్ బాటిళ్లు, పాలు, బిస్కెట్, బ్రెడ్ పాకెట్లు పంపిణీ చేశారు. పలు కాలనీల్లో టిఫిన్, రెండు పూటలా భోజనం, నిత్యావసర సరుకులు అందజేశారు. పునరావాస చర్యలతో పాటు వారికి అండగా ఉంటూ సర్వం కోల్పోయిన బాధితుల జీవితాలకు విశాల్ గౌడ్ ఆశాకిరణం అయ్యారు.

## కంటి వెలుగుతో ఇంటికి వెలుగు

కంటి వెలుగు ఇంటికి వెలుగు అన్నారు పెద్దలు. కళ్ల విషయంలో అందరూ ఎంతో జాగ్రత్తగా ఉండాలి. నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్యం భారం కాకూడదనే సదాశయంతో కాంగ్రెస్ యువనేత విశాల్‌గౌడ్ ఉచిత నేత్ర వైద్య శిబిరాలకు పూనుకున్నారు. ఇప్పటివరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతిఒక్కరికి ఉచితంగా వైద్యం అందించి కనుచూపు మెరుగయ్యేలా లక్ష్యంగా విశాల్ గౌడ్ సారథ్యంలో నడుస్తున్న యువ నేస్తం ఫౌండేషన్ కంకణం కట్టుకుంది. పిల్లలు, పెద్దలు, వృద్ధులు అందరికీ కంటికి సంబంధించిన సమస్యలకు నిపుణులైన డాక్టర్ల చేత కంటి వైద్య పరీక్షలు ఉచితంగా చేయించారు.

## నియోజకవర్గంలో వేలాదిగా కంటి వైద్య శిబిరాలు


కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ యువనేత విశాల్ గౌడ్ నేతృత్వంలో కుత్బుల్లాపూర్, నిజాంపేట్, రాజీవ్ గృహకల్ప, సుచిత్ర సెంటర్, కొంపల్లి, జీడిమెట్ల, బౌరమ్‌పేట్, దుండిగల్ గండిమైసమ్మ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిరంతరం కొనసాగుతున్నాయి. కంటి వైద్య చికిత్సలో ప్రత్యేక నిపుణులైన డాక్టర్లచే ప్రతి కాలనీలోనూ ఇప్పటికే వేలాదిగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించారు. కంటి శుక్లాలు దెబ్బతిన్న వారికి, ఇతర కంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన వారికి శస్త్రచికిత్స చేయించారు. వైద్యులు ఆపరేషన్‌కు ఎంపిక చేసిన వారిని ప్రత్యేక వాహనాల్లో ఆయా కాలనీల నుంచి ఆస్పత్రికి తీసుకెళ్లి, ఆపరేషన్ అనంతరం తిరిగి ఇంటికి చేరే వరకు రానుపోను ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించారు. ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు చేయించారు.

# పేదల చదువులకు పెద్దపీట

పిన్న వయసులోనే క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించి తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారు విశాల్ గౌడ్. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ గొప్పదనాన్ని, పథకాల సమాచారాన్ని జన బాహుళ్యంలోకి పంచుకుని పార్టీని విస్తరింపజేయడంలో నిమగ్నమయ్యారు. పగలనక, రాత్రనక, నిస్వార్థంగా, నిర్భయంగా కేవలం పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నారు. ఈ క్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో పేద విద్యార్థుల చదువు పట్ల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు విశాల్ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అందులో భాగంగా ప్రభుత్వం నుంచి స్టూడెంట్స్‌కు ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం, మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం రూ.10 వేలకు పెంపు, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను 6 నెలల్లో భర్తీ, మూతపడిన పాఠశాలలను మెరుగైన సౌకర్యాలతో పున:ప్రారంభం లాంటి పథకాలు నియోజకవర్గంలో ప్రతి బస్తీలో అమలయ్యేలా అవిరామంగా శ్రమిస్తున్నారు.

**పుస్తకాలు, పెన్నుల పంపిణీ**

పదో తరగతిలోపు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ పథకాలతో పాటు 'యువ నేస్తం ఫౌండేషన్' ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువ నాయకులు విశాల్‌గౌడ్ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆయన స్వయంగా సందర్శించారు. అక్కడి పరిస్థితులను గమనించి చేయాల్సిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో ఆరాతీసి, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి నిధులు విడుదల చేయడంలో విశాల్ గౌడ్ సఫలీకృతుడవుతున్నారు. చిన్నారులు, పేద విద్యార్థులకు ప్రతి ఏటా వేల సంఖ్యలో ఉచితంగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు నేరుగా ఆయనే అందజేసి పేదల విద్యను ప్రోత్సహిస్తున్నారు.



**యువతీయువకులకు ప్రోత్సాహం**

18 సంవత్సరాలు పైబడి, చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు ఉచితంగా అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది. జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి నిర్ణీత కాలంలో 2 లక్షల ఖాళీ పోస్టుల భర్తీ, నిరుద్యోగులకు చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు భారీ ప్రోత్సాహకాలు అందజేత, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు పథకాలు యువతీ యువకులకు చేర్చేలా విశాల్‌గౌడ్ కృషి చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా యువకులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు, వారిలో ప్రేరణ కల్పించేందుకు కాంగ్రెస్ యువనేత విశాల్ గౌడ్ పరితపిస్తున్నారు. అందులోభాగంగా బస్తీలు, కాలనీల్లో యువతకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఎంతోమంది క్రీడాకారులకు ఉచితంగా క్రీడాసామగ్రి అందజేసిన విశాల్ గౌడ్ తన సేవాగుణాన్ని చాటుకున్నారు.

# కరోనా విపత్తులో నేనున్నానంటూ...

2019లో కరోనా విపత్తులో ప్రపంచమే అతలాకుతలమైంది. వరుస లాక్‌డౌన్‌లతో సామాన్య, మధ్యతరగతి, పేద కుటుంబాలు విలవిలలాడాయి. తన సొంతగడ్డ కుత్బుల్లాపూర్‌లో పరిస్థితిని కళ్లారా చూసిన విశాల్‌గౌడ్ చలించిపోయారు. రోజువారీ వేతనదారులు, వీధి వ్యాపారులు, కార్మికులు లాంటి ఎంతోమంది అసంఘటిత రంగ కార్మికులు పడుతున్న బాధలను వీధి వీధినా తిరుగుతూ ప్రత్యక్షంగా చూశారు. జీవనోపాధి లేకుండా కుటుంబాన్ని పోషించుకోవడానికి అల్లాడుతున్న ఇబ్బందులను గమనించారు.






## పేదలకు భోజనాలు, నిత్యావసరాల పంపిణీ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా కరోనా విపత్తు తీవ్ర ప్రభావం చూపింది. సేవా హృదయం కలిగిన యువనేత విశాల్ గౌడ్ తనను నమ్ముకున్న ప్రజల కోసం కష్టాల్లో ఒకడిగా నిలిచారు. వెన్నంటి ఉంటూ బాధితుల్లో ధైర్యం నింపారు. కుత్బుల్లాపూర్, నిజాంపేట్, రాజీవ్ గృహకల్ప, సుచిత్ర సెంటర్, కోంపల్లి, జీడిమెట్ల, బౌరమ్‌పేట్, దుండిగల్ గండిమైసమ్మ ప్రాంతాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్వారంటైన కేంద్రాల్లో వసతులను పెంచడంలో అధికారులు, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, బాధితులకు మెరుగైన వైద్యం అందేందుకు విశాల్ గౌడ్ కృషిచేశారు.

# ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు

రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారు బాధ్యతలు స్వీకరించిన తరువాత అమలు చేసిన అనేక ప్రభుత్వ పథకాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల ముంగిటకు తీసుకెళ్ళడానికి ప్రభుత్వ యంత్రాంగంతో పాటు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ యువ నాయకుడు విశాల్‌గౌడ్ కూడా తీవ్రంగా కృషి చేస్తున్నారు. కార్యకర్తలకు నియోజకవర్గాల్లో సమావేశాలు జరిగినపుడు.. ప్రజలను కలుసుకోవడానికి, వారికి సేవ చెయ్యడానికి ప్రభుత్వ పథకాలు ప్రధానమైన ఆయుధాలుగా చెబుతారు విశాల్‌గౌడ్. ప్రతి ఒక్కరిని పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించడం, అవగాహన కల్పించడం చేస్తున్నారు.



## ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఊరూవాడా అభివృద్ధికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు విశాల్ గౌడ్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకున్నారు. ప్రభుత్వం నుంచి పెద్దఎత్తున నిధులు తీసుకురావడానికి ఉన్నతాధికారులను కలుస్తూ, సంబంధిత మంత్రులు, కాంగ్రెస్ పెద్దలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన అభయహస్తం పథకాలను లబ్ధిదారులకు చేర్చడంలో ప్రత్యేక కృషి చేస్తున్నారు. అధికారంలోవున్న తమ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్ళడం ద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేస్తున్నారు.

## రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ'ని ప్రకటించింది. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారు ప్రమాణస్వీకారం చేసిన ఆవెంటనే కాంగ్రెస్ అభయహస్తం పథకాల అమలుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మంత్రివర్గం, అధికారులతో సుదీర్ఘంగా చర్చించిన ముఖ్యమంత్రి, దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ చేసి ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీని నెరవేర్చినట్టయ్యింది. దీంతోపాటు రైతు భరోసా పథకంలో భాగంగా ఏటా రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేల చొప్పున అందించేందుకు గ్రామ గ్రామాన తిరుగుతూ అర్హులైన రైతులకు లబ్ధి చేకూర్చేందుకు పార్టీ తరపున కృషి చేస్తున్నారు.





## పేదలకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు

గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు, చేయూత పథకం కింద పేదలకు రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4 వేలు పింఛన్ పథకాలను అర్హులకు చేర్చడంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ యువ నాయకుడు విశాల్ గౌడ్ పార్టీ క్యాడర్‌తో కలసి నిత్యం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ ప్రజలకు సద్వినియోగమయ్యేలా తన వంతు కృషి చేస్తున్నారు.



## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ..

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విశాల్ గౌడ్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు, కష్టాలు తెలుసుకుంటున్నారు. వాటి పరిష్కారానికి తక్షణమే స్పందిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి చర్యలు తీసుకునేలా చేస్తున్నారు . ఉద్యమకారులపై ఉన్న కేసుల ఎత్తివేత, 250 గజాల ఇళ్ల స్థలం కేటాయింపు, రైతులకు రూ.3 లక్షల వరకు వడ్డీ లేని పంట రుణాలు, వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ పథకాలు నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులకు అందేలా చూస్తున్నారు.








## దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంపు

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయి. పుట్టిన ప్రతి ఆడబిడ్డకు ఆర్థిక సహాయంతో కూడిన బంగారు తల్లి పథకం, యాదవ, కురుమలకు గొర్రెల పెంపకం కోసం దళారీల ప్రమేయం లేకుండా రూ.2 లక్షలు అందజేత, బీడీ కార్మికులకు జీవిత బీమా, ఈఎస్ఐ, గీత కార్మికులకు రూ.10 లక్షల వరకు ఎక్స్‌గ్రేషియా పెంపు, గల్ఫ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, దివ్యాంగులకు నెలవారీ పింఛన్ రూ.6 వేలకు పెంపు వంటి పథకాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులకు అందించేందుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు విశాల్ గౌడ్ ప్రత్యేక కార్యాచరణతో అధికారులతో కలసి ముందుకు సాగుతున్నారు.





# KP VISHAL GOUD

Young and
Dynamic Leader
Congress, Qutalbpur

